# పడవెళ్ళిపోతున్నదీ

పడవెళ్ళిపోతున్నదీ

ఓ భక్తులార!

పడవెళ్ళిపోతున్నది!!

బాసురముగ సంసార

భవజలధీ నుండి || పడ ||

దీనిలో గొప్ప ప్రభువుండె

గానారేమి

పంచభూతాములందు

పంచివేసినా పడవ

గాంచగనై నైదు

గదులతో కూడున్న || పడ ||

పాల్నెయ్యి పెరుగులతో
మేల్ మేల్ మెరుగులతో
వాలాయముగా నెన్నో
వన్నెలూ కల్గియుండ
కాలా మను కింకరులు
కనిపెట్టి ఈడ్చుచుండా || పడ ||

చంద్ర సూర్యు లాదిగా
ఇంద్రాదు లెక్కిరీగా
ముందుగా గణపతీ
ముక్కోటి దేవతలు
ఎందరో ఎక్కినారు
ఇది ఏమి చోద్యమో || పడ ||

చుక్కాని బ్రహ్మదండీ

పడవకూ మిధ్య ఉక్కు

స్థంబముగానుండీ

గ్రక్కునను వైమానుగట్టీ

తెరచాపగుడ్డ పెక్కు

ఖర్మాలైమాను

పెనుగాలి వీచుచుండ || పడ ||

సత్యమైనట్టి

జ్యోతి సొంపుగా వెల్గుచుండ

అబ్బబ! తీర్చుకొనీ

ఔరౌరా యనుచుండె || పడ ||

మోహ జలధిలో

నడుపుచూ మునిగీ

పోకుండా బాహుబలము

తోనూచుచూ

ఆహ్ ! విజ్ఞాన నిరతి

యణి కళాసులు కూడ

సాహసమున హరిని పాడి

సోహమును గెయిచేయ || పడ ||